క్లుప్తంగా

ఇద్దరిపై కేసు

జమ్మికుంట: బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మాచనపల్లి గ్రామానికి చెందిన చింతం హరీశ్ అనే వ్యక్తి భార్య అఖిల ఇద్దరు పిల్లలతో అదే గ్రామానికి చెందిన మర్రిపల్లి అనిల్ అనే వ్యక్తితో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. హరీశ్ అన్న చింతం రమేశ్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా ప్రవేశించి నాలుగు తులాల బంగారం, రూ.72వేల నగదును ఎత్తుకొని పోయారని బాధితుడు రమేశ్ కోర్టు ద్వారా ఫిర్యాదు చేశాడు.

మద్యం మత్తులో ప్రయాణికుడి హల్‌చల్

శంకరపట్నం: ఆర్టీసీ బస్సులో డ్రైవింగ్‌కు ఆటంకం కలిగించిన వ్యక్తిని కేశవపట్నం పోలీసులకు అప్పగించారు. కరీంనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు బ్యానెట్‌పై కూర్చొని డ్రైవర్‌ను ఇబ్బందులు గురి చేస్తున్నాడని నేరుగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతన్ని పోలీసులకు అప్పగించారు. మద్యం మత్తులో ఉండడంతో కొంతసేపు స్టేషన్‌లో ఉంచి వదిలిపెట్టారు.

కోతుల దాడిలో ఒకరికి గాయాలు

శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్‌లో శనివారం కోతుల దాడిలో ఒకరికి గాయాలయ్యాయి. కాచాపూర్ గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి బ్రెడ్ ప్యాకెట్ ఇంటికి తీసుకెళ్లేందుకు పట్టుకొని బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురుచూస్తున్నాడు. అతడిపై కోతులు దాడి చేయడంతో గాయాలయ్యాయి.

కాంగ్రెస్‌లో చేరిక


శ్రీనివాస్‌కు కండువా వేస్తున్న కవ్వంపల్లి

మానకొండూర్: టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీలో సుదీర్ఘకాలంగా పని చేసిన శ్రీనివాస్.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో తన అనుచర గణంతో చేరినట్లు తెలిపారు. తోట పెద్ద శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, చంద్రమోహన్, తోట శ్రీనివాస్, నంబర్ శ్రీనివాస్, మడిపల్లి రాజిరెడ్డి, తోట సంపత్, దర్శనాల తిరుపతి, రవి, తోట సంతోష్, నాగరాజు, 50 మంది పార్టీలో చేరారు.

ఆమె మరణం తీరని లోటు


పరామర్శిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

చిగురుమామిడి: ప్రజల కోసం పరితపించే నాయకురాలు బుర్ర శివలీల అని, ఆమె మరణం తీరని లోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఇందుర్తి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన శివలీల సీపీఐలో సుదీర్ఘకాలంగా పని చేసిందని, మండల, జిల్లాస్థాయిలో ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిందన్నారు. ప్రజల మద్దతుతో ఎంపీటీసీ సభ్యురాలిగా గెలుపొంది గ్రామాభివృద్ధికి తనవంతు పాత్ర పోషించిందని అన్నారు. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, కొయ్యడ సృజన్‌కుమార్, బోయిని అశోక్, జాగీరు సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, బూడిద సదాశివ, నాయకులు ఎండీ ఉస్మాన్‌పాషా, మాజీ సర్పంచ్ అందె స్వరూప ఉన్నారు.

రవి కుటుంబాన్ని ఆదుకోవాలి

చిగురుమామిడి: ఈనెల 10న టాటాఏసీ ఢీకొని మృతిచెందిన దరిపెల్లి రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికె బుచ్చన్నయాదవ్ కోరారు. శనివారం రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అడ్వకేట్ రామ్‌మోహన్, హమాలీ సంఘం నాయకులు రాజు, జంగం లింగయ్య, తాళ్ల రాజయ్య, మ్యాదర రవి ఉన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకం

శంకరపట్నం: మండలంలోని మూడు గ్రామాల్లో బీజేపీ బూత్ అధ్యక్షులను నియమించినట్లు మండల అధ్యక్షుడు అనిల్ తెలిపారు. కేశవపట్నం, అర్కండ్ల, కరీంపేట బూత్ అధ్యక్షులుగా తోట అనిల్, నేదురు అరుణ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా స్వామి, అరవింద్, సురేశ్‌ను నియామకం చేశామని పేర్కొన్నారు.

అమ్మవారి శోభాయాత్ర



చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం భక్తులు అమ్మవారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ప్రారంభించారు. పట్టణంలోని వీధుల గుండా అమ్మవారి యాత్ర జరగగా.. భక్తులు ఘన స్వాగతం పలికారు. జ్ఞాన సరస్వతి అమ్మవారితోపాటు లలితాదేవి, లక్ష్మీదేవిలను ఊరేగించారు. గుర్రం ఆనందరెడ్డి, పుల్యాల లక్ష్మారెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, భాష్యం నవీన్‌కుమార్, దేవానంద్, కనకరాజు, వినోద్ కుమార్, రవికుమార్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి శరణం.. అయ్యప్ప శరణం..



హుజూరాబాద్: పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆరట్టు వేడుకలను శనివారం ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామిని అందంగా అలంకరించి రథంపై మేళతాళాలు, నృత్యాలు, భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా శోభాయాత్ర నిర్వహించారు. రథం ముందు పేటతుళ్లి ఆడారు. భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తపల్లిలోని శ్రీనాగేంద్రస్వామి దేవాలయం వద్ద స్వామివారికి పంచామృతాలతో అభిషేకించి చక్ర స్నానం చేయించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు, గురుస్వాములు పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామికి పూజలు



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బోద్దుల రవీందర్, అర్చకుడు శేషం వరప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీదత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ శ్రీదత్త పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుంచి తీసుకొచ్చిన దత్త పాదుకలను ఆలయం ఆవరణలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బోద్దుల అరుణ, జూగురు సదానందం, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం


గుండ్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


హుజూరాబాద్ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ ప్రారంభిస్తున్న ప్రణవ్

గన్నేరువరం: విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మెనూ అమలు కార్యక్రమానికి ఎమ్మెల్యే అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మండల ప్రత్యేకాధికారి రామానుజచార్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ లావీనా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, జిల్లా కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్: విద్యారంగ కృషే ప్రభుత్వ ధ్యేయమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో మహాత్మ జ్యోతిరావుపూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. వసతి గృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించారు. హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జమ్మికుంట: పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌ప్రకాశ్ తదితరులు

బేడ బుడగ జంగాలకు స్థలముంటే రూ.6లక్షలు, స్థలం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లలో 40 శాతం కేటాయించి న్యాయం చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు కోరారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో వొడితల ప్రణవ్‌కు వినతిపత్రం అందజేశారు.

జమ్మికుంట: తనుగుల గురుకుల పాఠశాలలో డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌ప్రకాశ్, పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో ఎంపీడీవో భీమేశ్, బీసీ వెల్ఫేర్ పాఠశాలలో జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, ఆయా వసతి గృహాల్లో అధికారులు సందర్శించారు. డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుదలపై విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

సైదాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తోందని సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం సైదాపూర్(బోర్నపల్లి) ఎంజేపీబీసీ గురుకుల పాఠశాలను సందర్శించి మెనూ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ సుధాకర్, ఆర్డీవో రమేశ్‌బాబు, పాఠశాల ప్రత్యేకాధికారి రాణి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ శనివారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి, ప్రత్యేకాధికారి తిరుపతిరావు, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, నిజానపురం చందు, మోహన్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నం మోడల్ స్కూల్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించారు. మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మెనూ పరిశీలించారు. కేశవపట్నం ఎస్సీ హాస్టల్‌లో నూతన మెనూను ఎంపీడీవో కృష్ణప్రసాద్ ప్రారంభించారు.

పత్తి, కంది పంట దగ్ధం

శంకరపట్నం: కేశవపట్నంలో శనివారం పత్తి, కంది పంట దగ్ధమైనట్లు చెనవేని అయిలయ్య అనే రైతు తెలిపారు. కేశవపట్నం శివారులో 1.10 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా.. పత్తి, కంది పంట సాగు చేశాడు. సమీపంలో మరో రైతు వరి సాగు చేసి హార్వెస్టర్‌తో వరి కోయగా.. కోసిన వరి కొయ్యలకు నిప్పు పెట్టాడు. అయిలయ్యకు చెందిన పత్తి, కంది పంటకు నిప్పంటుకొని కాలిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై ఏఎస్సై సుధాకర్‌ను వివరణ కోరగా.. విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



చొప్పదండి: దేశాయిపేట, రెవెళ్లి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి గతంలో వర్షాలకు ధ్వంసం కాగా.. నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికిరువైపులా మట్టి కొట్టుకుపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. రెండు గ్రామాల మధ్య రైతులకు ప్రయోజనకరంగా ఉన్న దారిపై బ్రిడ్జిని పునరుద్ధరించాలి.

– మహేశ్, దేశాయిపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో, చొప్పదండి, సెల్ నంబర్: 9951832435

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

చిత్ర కథ



పార్కింగ్ లేక పరేషాన్

శంకరపట్నం: కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్‌లో వాహన పార్కింగ్ లేక ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 10న వెహికిల్ పార్కింగ్ గడువు ముగిసిపోవడంతో ఆర్టీసీ అధికారులు పార్కింగ్‌లో వాహనాలకు అనుమతివ్వడం లేదు. కొత్తగా టెండర్ దక్కించుకున్న వ్యక్తి పార్కింగ్ సేవలు చేపట్టకపోవడంతో మండలంతోపాటు వీణవంక, సైదాపూర్, తిమ్మాపూర్, చిగురుమామిడి మండలాల నుంచి వచ్చే వాహనదారులు బస్టాండ్ ఆవరణలో నిలిపి వెళ్తున్నారు. అధికారులు స్పందించి పార్కింగ్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలిపి తాళం వేసి వెళ్తున్న వాహనదారులు.. భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నారు.

ప్రశ్నిస్తే కేసులా: పాడి కౌశిక్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో ఆరు గ్యారంటీ హామీలు అమలయ్యేవరకు విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుంటే ప్రశ్నించిన వారిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసులు పెట్టిస్తున్నారన్నారు. లగచర్ల రైతులు ప్రభుత్వానికి తమ భూమినివ్వమంటూ వేడుకున్నా వినకుండా దౌర్జన్యంగా ప్రభుత్వం పేదల భూములు లాక్కుంటూ ఎదురుతిరిగినవారిని అరెస్టులు చేయించి జైల్లో వేయించడం సిగ్గుచేటని అన్నారు. కేటీఆర్‌ను ముట్టుకోవాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండమవుతుందని హెచ్చరించారు. లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండలాధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాపతిరుమల్‌రెడ్డి, అపరాద ముత్యంరాజు, ఇమ్రాన్, కొండ్ర నరేశ్ తదితరులున్నారు.

విద్యావ్యవస్థ పరిరక్షణకు కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: విద్యావ్యవస్థ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయడంతోపాటు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, మధురానగర్‌లోని మైనారిటీ గురుకుల పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందన్నారు. మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో రాము, సహకార సంఘం అధ్యక్షుడు వెలిచాల తిరుమల్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్‌రెడ్డి, వేముల భాస్కర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, ముత్యం శంకర్, వొడ్నాల యగ్నేశ్, పడాల రాజన్న, బూర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, మధు, చందు, రోమాల రమేశ్, కొలిపాక స్వామి, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న వొడితల ప్రణవ్


లబ్ధిదారులతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తదితరులు

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.32.54లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు నివాసంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణం, మండలంలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.10,89,000 చెక్కులను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు జూగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్, నాయకులు బోద్దుల రవీందర్, పొనగంటి మల్లయ్య, బచ్చు శివశంకర్, భోగం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

రామడుగు: షానగర్ గ్రామ ప్రధాన చౌరస్తాలో ఈనెల 26న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను శనివారం పలువురు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత, పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, స్వేరోస్ నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.